ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ:06.10.2025 సమయం:13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తో సహా జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికకు ఈ సాయంత్రం ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేయనుంది.
2. బీసీ రిజర్వేషన్ల జీవోను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై సుప్రీంకోర్టులో ఈరోజు విచారణ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో సహా.. మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ఢిల్లీలో న్యాయ నిపుణులతో చర్చించారు.
3. హైదరాబాద్ సహా 18 జిల్లాల్లో ఈ రోజు ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని ప్రాంతీయ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.
4. ఈరోజు ప్రపంచ ఆవాస దినోత్సవా న్ని జరుపుకుంటున్నారు. ప్రజలు నివసించడానికి సురక్షితమైన ప్రదేశం ప్రాథమిక హక్కు అని పలువురు మేధావులు చెప్తున్నారు.

-------------------------------

**ఈసీ షెడ్యూల్**

భారత ఎన్నికలసంఘం ఈ సాయంత్రం న్యూఢిల్లీలో బీహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనుంది. దీంతో పాటే, మన రాష్ట్రంలో ఖాళీగా ఉన్న జూబ్లీ హిల్స్ శాసనసభ స్థానం ఉప ఎన్నికకు కూడా షెడ్యూల్ విడుదల చేసే అవకాశం కనిపిస్తోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్, వివేక్జోషిలతో కలిసి ఎన్నికల తేదీలను మీడియాకు వివరిస్తారని భావిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తే , ఆదర్శ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వస్తుంది. మరోవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం ప్రధాన రాజకీయ పార్టీలన్నీ సిద్ధమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ముగ్గురు పేర్లతో కూడిన జాబితాను పార్టీ అధిష్టానానికి పంపించింది. బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే అభ్యర్థిని ప్రకటించడంతో పాటు..

ఎన్నికల ప్రచారం మొదలు పెట్టింది. అటు.. బీజేపీ కూడా తమ పార్టీ అభ్యర్థి కోసం కసరత్తు చేస్తోంది.

**ఎస్ఎస్డీ అండ్ డెస్క్**

-------------------------

**ఢిల్లీ సుప్రీం**

రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల జీవోను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై సుప్రీంకోర్టులో ఈరోజు విచారణ జరిగే నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహా.. మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ఢిల్లీకి వెళ్లారు. ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించేలా అక్కడే ఉండి పర్యవేక్షిం చారు. ఈ క్రమంలోనే ఈ ఉదయం పలువురు న్యాయకోవిదులతో సమావేశమయ్యారు.

**డెస్క్**

--------------------------

**తుమ్మల సమీక్ష**

రాష్ట్రంలో పత్తి కొనుగోలు కు సంబంధించి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమీక్షా సమావేశంలో భారత కాటన్ కార్పొరేషన్ ఎండీ , రాష్ట్ర ప్రభుత్వ మార్కెటింగ్ శాఖ అధికారులు , జిన్నింగ్ మిల్లర్లతో మంత్రి చర్చిస్తున్నారు. పత్తి కొనుగోళ్లలో సమస్యలు లేకుండా చూడాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

**పీఎస్**

-------------------------

**జూబ్లీహిల్స్**

జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల నేపథ్యంలో , నియోజకవర్గానికి చెందిన సెక్టార్ అధికారులకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా

ఎన్నికల అధికారి ,  జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టార్ అధికారుల విధులు, బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

**పీటీసీ హైదరాబాద్**

--------------------------

**ఆర్ బీ ఐ**

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు మరిన్ని రుణాలు అవసరమని తెలంగాణ ప్రభుత్వం కోరినట్లు రిజర్వు బ్యాంకు(ఆర్‌బీఐ) తాజా నివేదికలో వెల్లడించింది. ఈ నెల నుంచి డిసెంబరు వరకు 3 నెలల్లో దశలవారీగా 9వేల 600 కోట్ల రూపాయల రుణాలు సేకరించనుందని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ బాండ్లను వేలం వేయనుందని ఆర్‌బీఐ తెలిపింది.

**డెస్క్**

-------------------------

**ఖమ్మం ట్రేడ్ టాపర్**

ఆసక్తి ఉంటే అవకాశాలకు కొదవ ఉండదని నిరూపించింది ఖమ్మం గ్రామీణ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన తాళ్లూరి పల్లవి. హైదరాబాద్ లోని నేషనల్ స్కిల్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్లో ఏడాదిపాటు ఏఐ విభాగంలో శిక్షణ పొంది, ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ విభాగంలో ఆల్ ఇండియా ట్రేడ్ టాపర్ గా నిలిచి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ప్రధానమంత్రి చేతులమీదుగా అవార్డు పొందడం సంతోషంగా ఉందని పల్లవి ఆకాశవాణికి చెప్పారు.

**సౌండ్ బైట్ - పల్లవి**

**పీటీసీ ఖమ్మం**

---------------------

**వరంగల్ పత్తి కొనుగోళ్లు**

వరంగల్ లోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్లో ఈనెల 21వ తేదీ నుంచి పత్తి కొనుగోళ్లు చేపట్టనున్నట్టు భారత కాటన్ కార్పొరేషన్ వరంగల్ శాఖ మేనేజర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. పత్తిని మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ఈ సంవత్సరం కపాస్ కిసాన్ మొబైల్ యాప్ ను సీసీఐ ప్రవేశపెట్టినట్టు పేర్కొన్నారు. రైతులు ఈ యాప్ లో స్లాట్ బుకింగ్ చేసి ఏడు రోజుల లోపు నిర్ణీత కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని సూచించారు.

**పీటీసీ వరంగల్**

--------------------------------

**సిరిసిల్ల స్వస్త్ నారీ**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వస్త్ నారి, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం రాజన్న సిరిసిల్ల జిల్లాలో విజయవంతమైందని , జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.రజిత చెప్పారు. ఆకాశవాణితో మాట్లాడుతూ..

**సౌండ్ బైట్ - డాక్టర్ రజిత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,**

**పీటీసీ సిరిసిల్ల**

--------------------------

**ములుగు జీఎస్టీ బైట్**

జీఎస్టీ స్లాట్ రేట్లను కేంద్ర ప్రభుత్వం సవరించడంతో సామాన్య ప్రజలకు ఊరట లభించనుందని ములుగు జిల్లా వాసులు చెబుతున్నారు. జిల్లాకు చెందిన ఎల్ఐ సి ఏజెంట్ అల్లే శోభన్ ఆకాశవాణితో మాట్లాడుతూ..

**సౌండ్ బైట్ ... ఎల్ఐసి ఏజెంట్ అల్లే శోభన్**

**పీటీసీ ములుగు**

-------------------------------

**వాతావరణం**

హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో ఈరోజు ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. అలాగే , మేడ్చల్ మల్కాజ్గిరి , ఆదిలాబాద్, నల్గొండ, పెద్దపల్లి సహా 18 జిల్లాల్లో ఈ రోజు ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని అలర్ట్ జారీ చేసింది.

**పీఎస్**

--------------------------

**ఆవాస దినోత్సవం**

ఈరోజు ప్రపంచ ఆవాస దినోత్సవం ( World Habitat Day). ప్రతి సంవత్సరం అక్టోబరు మొదటి సోమవారం రోజున దీనిని జరుపుకుంటారు. ప్రజలు నివసించడానికి సురక్షితమైన , మంచి ప్రదేశం అందరి ప్రాథమిక హక్కు అని తెలియజేయడంతో పాటు.. పట్టణాలు , నగరాల స్థితిని మెరుగుపరచడం ప్రజలందరికీ దీనిపై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం. 1985లో ఐక్యరాజ్యసమితి దీనిని ప్రతిపాదించింది. పట్టణ సంక్షోభ ప్రతిస్పందన (Urban Crisis Response) ఈ సంవత్సరం ఇతువృత్తం.

**డెస్క్**

---------------------------

**సిరిసిల్ల వర్షం**

కాగా, రాజన్న సిరిసిల్ల జిల్లా లో నిన్న మధ్యాహ్నం నుంచి ఈరోజు తెల్లవారుజాము వరకు భారీగా వర్షం కురిసింది.. సిరిసిల్లలో 64.5 మిల్లీమీటర్ల వర్షం నమోదు కాగా , కోనరావుపేటలో 60.3 మిల్లీమీటర్లు, వేములవాడలో 39.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది.

**పీటీసీ సిరిసిల్ల**

**ఆసిఫాబాద్ బంద్**

శరన్నవరాత్రి నిమజ్జనోత్సవాల సమయంలో పోలీసులు ఉత్సవ కమిటీ సభ్యులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ.. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఈరోజు బంద్ కొనసాగుతోంది. హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంద్ కు అధికార కాంగ్రెస్ పార్టీ సహా బిజెపి, బీఆర్ఎస్ మద్దతు ఇస్తున్నాయి.

**పీటీసీ ఆసిఫాబాద్**

**ఏపీపీ గడువు**

అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) పోస్టుల కోసం దరఖాస్తుల స్వీకరణ గడువును తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్పీఆర్బీ) మరో వారం రోజులపాటు పొడిగించింది. 118 పోస్టుల భర్తీకి గత నెల 12న ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ గడువు నిన్నటితో ముగిసింది. వరుస సెలవుల్ని దృష్టిలో ఉంచుకొని ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించేందుకు గడువును ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు పొడిగిస్తున్నట్లు మండలి ఛైర్మన్ వి.వి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో వెల్లడించారు.

**డెస్క్**

**హౌరా ఎక్స్ ప్రెస్**

హౌరా నుంచి సికింద్రాబాద్ వెళ్తున్న ఫలక్ నుమా ఎక్స్ ప్రెస్ రైలు సాంకేతిక లోపంతో నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో నిలిచి పోయింది. దాదాపు రెండున్నర గంటలపాటు రైలు నిలిచి పోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం 7గంటల 28 నిమిషాలకి మిర్యాలగూడ వచ్చిన రైలు ఇంజిన్లో లోపాన్ని గుర్తించిన అధికారులు రైలును అక్కడే నిలిపివేశారు. మరమ్మత్తుల కోసం ప్రయత్నించినప్పటికీ కూడా సఫలం కాకపోవడంతో ఉన్నతాధికారుల సూచనలతో యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట నుంచి మరో ఇంజన్ తెప్పించి రైలును సికింద్రాబాద్ కు పంపించారు.

**పీటీసీ నల్గొండ**

**మంచిర్యాల ఎల్లంపల్లి**

ఎగువన మహారాష్ట్ర తో పాటు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలతో మంచిర్యాల జిల్లా గుడిపేట వద్ద గల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటి సామర్థ్యం 148 మీటర్లు కాగా, ప్రస్తుతం 147.77 మీటర్లకు చేరింది.

**పీటీసీ మంచిర్యాల**